క్లుప్తంగా

నేడు కార్యాలయం ప్రారంభం

కడ్తాల్: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించనున్నట్లు పీఆర్‌ఏఈ పరమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఐక్యతతో ముందుకు..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్: స్వచ్ఛందంగా నిధులను సమీకరించి కమ్యూనిటీ హాల్‌ను నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కమ్మగూడలోని 19వ వార్డులో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కౌన్సిలర్ కవితతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవంలో పాల్గొన్న నాయకులు, భక్తులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్, జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఆనందప్ప ఆధ్వర్యంలో ఈ కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరప్ప, కోశాధికారి వినేశ్, జీహెచ్‌ఎంసీ అధ్యక్షుడు శివశరణ్‌తో పాటు రాచప్ప, రాజశేఖర్, అనిల్‌రాకేశ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

70వ రోజుకు చేరిన దీక్షలు



గట్టుఇప్పలపల్లిలో దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకుడు రేణురెడ్డి డిమాండ్ చేశారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలముగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారానికి 70వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ 70 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, దామోదర్, రామచంద్రయ్య, చంద్రయ్య, నరసింహ, ఈదమయ్య, మహేశ్, జంగయ్య, బాలయ్య, రాజు, మహేందర్, రాధాకృష్ణ, పవన్, మల్లయ్య పాల్గొన్నారు.

శ్రావణ శోభ



కుంకుమార్చన చేస్తున్న భక్తులు

మీర్‌పేట: డివిజన్ పరిధిలోని శివసాయినగర్‌లో ఆదివారం ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. గౌరీ నీలకంఠేశ్వర సమేత లక్ష్మీగణపతి ఆలయంలో శ్రావణమాస బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిచారు. గాయత్రి సేవా సంఘం మీర్‌పేట ఆధ్వర్యంలో సామూహిక లలిత, మహాలక్ష్మి సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. అదే విధంగా సామూహిక లలితా సహస్రనామ స్తోత్ర పారాయణంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకటకృష్ణారావు, వెంకటరమణ, గాయత్రిసేవా సంఘం ప్రతినిధులు శ్రీనివా స ప్రసాద్, వంశీకృష్ణ, రామచంద్రరావు, బాపిరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి

కందుకూరు: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహేశ్వరం సీఐ ముని సూచించారు. ఆదివారం మహేశ్వరం పీఎస్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు, పీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తదితరులు



కడ్తాల్: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు

వీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

వంగివంగి దండాలు పెట్టే రోజుల్లోనే దొర పెత్తనాన్ని ఎదిరించిన ధీరవనిత ఆమె. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేత పట్టి కదనరంగంలో దూకిన సాహసి. ఆడదని అలుసుగా చూసిన దొర కంట్లో నలుసు అయింది. సవాల్ విసిరి గడీలను గడగడలాడించింది. పీడితల చేతిలో ఆమె ఎర్రజెండా. ఆమె ఎవరో కాదు తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ. ఆశయమే శ్వాసగా ఉద్యమానికి ఊపిరిలూదిన ఐలమ్మ... ఎందరికో పోరాట మార్గమైంది. భూమితోనే విముక్తి ముడిపడి ఉందని పోరాటంలో ఒరిగిన బందగి దారిలో నడిచింది. పోరాట మార్గంలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచారు ఐలమ్మ.



హయత్‌నగర్: ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు



మంచాల: ఐలమ్మ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి తదితరులు



ఆమనగల్లులో ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



తుర్కయంజాల్: ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నేతలు



మాడ్గుల: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై నేడు నిరసన

తుక్కుగూడ: సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ వాఖ్యలకు నిరసనంగా సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉదయం 11 గంటలకు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గాయత్రీనగర్ వాసికి డాక్టరేట్



కేవీఆర్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, జయసుధ

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ నివాసి, వీటీ రాయల్ చిట్‌ఫండ్ చైర్మన్ కసిరెడ్డి డాక్టరేట్ పొందారు. సామాజిక సేవా విభాగంలో ఇండో ఇజ్రాయిల్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ క్రిస్టియన్ యూనివర్సిటీ వారు ఈ డాక్టరేట్‌కు కసిరెడ్డిని ఎంపిక చేశారు. శనివారం రాత్రి నగరంలోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ ఆయనకు డాక్టరేట్‌ను అందేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు తన వంతు బాధ్యతగా సాయం చేయాలనే ఉద్దేశంతో కొన్నేళ్లుగా వీటీ రాయల్ చిట్ ఫండ్ నుంచి పేద పిల్లల చదువుకు ఫీజులు, పుస్తకాలు అందజేయడం, పేదలకు వైద్యఖర్చులు, చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వారానికి రెండు రోజులు ఆహార పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

బోనాల ఉత్సవాలకు విరాళం

కడ్తాల్: పోచమ్మ బోనాల ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధి కోసం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్– గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంయుక్తంగా రూ.40 వేలు ఆర్థికసాయం ప్రకటించారు. ఆదివారం ట్రస్ట్ చైర్మన్‌లు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బోనాలను ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, రాములు, శ్రీశైలం, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

కడ్తాల్: మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన వీరయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వార రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో రైతుబంధు మండల అధ్యక్షుడు జోగు వీరయ్య, సర్పంచ్ భాగ్యమ్మ, ఉప సర్పంచ్ ముత్యాలు, నాయకులు జంగయ్యగౌడ్, రాములు, సుమన్, మల్లేశ్, కిష్టయ్య, శంకరయ్య ఉన్నారు.



విరాళం అందజేస్తున్న దశరథ్, వెంకటేశ్‌గుప్తా

బోనం.. వైభవం..

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిదిలోని విఠాయిపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం బీరప్ప బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనం కుండలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ సుజాత, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాచారంలో...

యాచారం: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. నక్కర్తమేడిపల్లి, యాచారం, నందివనపర్తి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో పోచమ్మ, బీరప్ప తదితర దేవతామూర్తులకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముందు జాగ్రత్తగా ఆయా గ్రామాల్లో ఎలాంటి చర్యలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

రామాసిపల్లి మైసమ్మ బోనాలు

తలకొండపల్లి: మండలంలోని వెల్జాల్‌లో ఆదివారం రామాసిపల్లి మైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. పప్పు బెల్లంతో తయారు చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాన్ని చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల వేడుకల్లో భాగంగా అమ్మవారికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగీత శ్రీనివాసుయాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, సత్యం, జంగయ్య, రవి, విష్ణువర్ధన్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కడ్తాల్: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ఎమ్మెల్యే పూజలు జరిపారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



విఠాయిపల్లిలో బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు



బోనాల ఊరేగింపులో గ్రామస్తులు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



రోగులకు మందులు అందజేస్తున్న వైద్యురాలు

ఇబ్రహీంపట్నం రూరల్: ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తులేకలాన్ గ్రామ సర్పంచ్ యాదగిరి కోరారు. ఆదివారం తులేకలాన్ గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదన్నారు. దీంతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, వైద్యులు శిరీష, శుభాశ్, స్వర్ణలత, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం మంచిదని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ హరిత అన్నారు. ఇంజాపూర్‌లోని వార్డు కార్యాలయంలో నవీన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్‌రాజ్ గౌడ్, గౌస్ పాషాతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వారధి కోసం పోరుబాట

- ఏడాది క్రితం శంకుస్థాపన
- నిధులు మంజూరు.. పనుల్లో జాప్యం
- అవస్థలు పడుతున్న గిరిజన తండాలు
- దీక్షకు పలువురి సంఘీభావం



దీక్షలో పాల్గొన్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డతండా నుంచి శంకరకొండతండా రోడ్డులో ఉన్న కత్వ వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మించాలని మేడిగడ్డతండా గేటు వద్ద మేడిగడ్డతండా, చెప్టతండా, దయ్యాలబోడుతండా, సామాయిపల్లితండా, కేశ్యతండా, శంకరకొండతండాలకు చెందిన పలువురు యువకులు నిరాహార దీక్ష చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ఎందుకు చేపట్టడం లేదని వారు ప్రశ్నించారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఏడాది క్రితం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు చేపట్టకపోవడంతో వాగు ప్రవహించిన సమయంలో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ యువకులు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో స్థానిక నాయకులు మల్లేశ్‌నాయక్, ప్రశాంత్‌నాయక్, కృష్ణనాయక్, జేపీఎల్ నరేశ్‌నాయక్, మహిపాల్, రాజునాయక్, నవీన్‌నాయక్, అంజ్యానాయక్, నందు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలకు సంఘీభావం

నిరాహార దీక్షకు పలువురు సంఘీభావం ప్రకటించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం అధ్యక్షుడు రాజునాయక్, బీఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణనాయక్ తదితరులు మద్దతు ప్రకటించారు.

సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సరూర్‌నగర్ డివిజన్ ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ మెంబర్స్, బీఆర్ఎస్ నాయకులను కలిశారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ సాధిక్ , మహ్మద్ ఇస్మాయిల్, సలీం, జహీర్, హదర్‌బాషా, రజాక్, ఫయాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు నేడు భూమి పూజ

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బొడ్రాయి ప్రతిష్ఠకు సోమవారం భూమి పూజ నిర్వహించనున్నట్లు సర్పంచ్ కిరణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొనాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హుడాకాంప్లెక్స్: ఉచిత వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు గండు ధనంరెడ్డి అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరకాలనీ రోడ్డు నెం–3లోని కమ్యూనిటీహాల్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అపోలో ఆస్పత్రి, లిఖిత డయాగ్నోస్టిక్స్, కేర్ ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ పరీక్షలతో పాటు కంటి, చెవి, దంత పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి సప్పిడి గోవర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌చారి, సత్యనారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, ముత్యంరెడ్డి, మురళి, కౌండిన్య, వైద్యులు సరిసజ, ఆదిత్య, విశ్వశాంతి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

కేశంపేట: మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ఆర్ఐ గోగు వెంకట్‌నారాయణరెడ్డి అన్నదానం నిర్వహించారు. అనంతరం గోగు వెంకట్‌నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతలు ప్రజలను సుఖసంతోషలతో ఉంచాలని కోరారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్దవెల్లి, లేమామిడి సర్పంచులు పార్వతమ్మ, శ్రీశైలంగౌడ్, వెంకటయ్య, పల్లాటి కృష్ణయ్య, మన్మధరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాకుండానే శంకుస్థాపన చేస్తాం

కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రభాకర్‌రెడ్డి

బడంగ్‌పేట్: బీఆర్ఎస్ నాయకులు ప్రొటోకాల్ పాటించకుండా భ్రష్టు పట్టిస్తున్నారని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ వివాదంపై ఆయన ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మేయర్ పారిజాతను ప్రొటోకాల్ విషయంలో అవమాన పరిచినా ఆమె దుఃఖాన్ని దిగమింగుకుని ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యాక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో మంత్రి రాకముందే టెంకాయ కొడతాం.. ఎవరు అడ్డుకుంటారో చూస్తామని సవాల్ చేశారు. శంకుస్థాపలన దిమ్మెల వెనుక బీఆర్ఎస్ బ్యానర్లు కట్టి కార్పొరేటర్లను అవమాన పరుస్తున్నారన్నారు. 32 డివిజనర్లు ఉన్న కార్పొరేషన్లో కేవలం 15 డివిజన్లకే హెచ్ఎండీఏ నిధులు మళ్లిస్తున్నారని ఆరోపించారు. మిగిలిన డివిజన్లను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్లుగా ఓటమి పాలైన నాయకులతో తీర్మాణాలు, మెజర్‌మెంట్లు ఎలా చేయిస్తారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రాళ్లగూడం సంతోషి, బాలు నాయక్, మనోహర్, సుదర్శన్‌రెడ్డి, ఎర్ర జైహింద్, నియోజకవర్గం యూత్ వింగ్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, అమృతనాయుడు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలనే లక్ష్యం



పీఆర్ క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

- మంత్రి సబితారెడ్డి
- ‘పట్నం’లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్, పంచాయతీరాజ్ విజిలెన్స్, క్వాలిటీ, కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లేందుకు ఒక విజన్‌తో పనిచేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్, పంచాయతీరాజ్ విజిలెన్స్, క్వాలిటీ, కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలనా సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి పలు సంస్కరణలు చేపట్టి అమలు పరుస్తున్నట్లు చెప్పారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్ కలను సాకారం చేయాలని పట్టుదలతో ఉన్నారన్నారు. పాలమూరు–రంగారెడ్డి, శివన్నగూడ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ల ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, మునుగోడు నియోజకర్గాలకు త్వరలో సాగునీరు వస్తాయని తెలిపారు. ఇందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని రంగాల్లో నియోజకర్గం ప్రగతి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్, జెడ్పీటీసీ భూపతిగాళ్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, పీఆర్ క్వాలిటీ, కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మోహన్‌రావు, డీఈఈ గంగాధర్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌చంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కడ్తాల్, అబ్దుల్లాపూర్‌మెట్ డిప్యూటీ ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.